క్లుప్తంగా



విజయవాడలో నిర్మల్ హృదయ్ భవన్ను సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి దంపతులు మంగళవారం సందర్శించారు. వీరిని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

పెనుగంచిప్రోలు: ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని ఎంపీడీఓ ఎస్వీ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలపై నవాబుపేట గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు లబ్ధిదారులతో మాట్లాడి గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలన్నారు.నిర్మాణ దారులకు ప్రభు త్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. హౌసింగ్ ఏఈ సుబ్బారావు పాల్గొన్నారు.

జాతీయ పతాకంపై అవగాహన

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో గ్రేడ్–1 శాఖ గ్రంథాలయంలో మంగళవారం పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయుడు పర్సా లక్ష్మణరావు జాతీయ పతాకాలతో విద్యార్థులకు మూడు రంగులు, అశోక ధర్మచక్రం గురించిన దేశభక్తి గీతాన్ని అభినయం చేస్తూ విద్యార్థితో చేయించారు. జాతీయ జెండాలోని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు, అశోక ధర్మచక్రం విశిష్టతను గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయుడు డి.నాగేశ్వరరావు కథలు చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎ.ప్రభ, సిబ్బంది శ్యామల, సత్యావతి పాల్గొన్నారు.

బోరుపంపు ప్రారంభం

పెనుగంచిప్రోలు: స్థానిక డంపింగ్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుపంపు మోటార్ను మంగళవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం చెరువు కట్ట వద్ద నిర్మాణంలో ఉన్న పార్క్ను సందర్శించారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మైనింగ్, పూసల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు బత్తుల రామారావు, కుమారి, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేల్పుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాధారణ సమావేశం

జగ్గయ్యపేట అర్బన్ : పేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మంగళవారం తెలిపారు. కౌన్సిల్ మీటింగ్ హాల్లో ఉదయం 11 గంటలకు జరుగు ఈ సమావేశంలో పట్టణంలోని పలు అభివృద్ధి పనులు, కేటాయింపులు తదితర 120 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ సభ్యుల ఆమోదం కోసం సిద్ధం చేసినట్లు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, ఎక్స్–అఫిషియో మెంబర్లు హాజరు కావాలని కోరారు.

ఆలయానికి విరాళాలు

పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీతిరుపతమ్మవారి ఆలయానికి మంగళవారం పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. ఆలయంలోని ఉపాలయం శ్రీఅంకమ్మవారి ఆలయ గోపురం వెండి తాపడం తయారీకి నల్గొండ జిల్లా, కోదాడ పట్టణానికి చెందిన పెండ్యాల శేష వర్ధిని రూ.25 వేలు విరాళంగా ఆలయ పురోహితులు శివరాంభొట్ల ఆంజనేయశర్మ చేతుల మీదుగా అందజేశారు. ఆమె కుమార్తె గుడివాడ పట్టణానికి చెందిన యలమంచిలి కీర్తి, సీతారామకిషన్ దంపతుల పేరుపై గోశాలలోని గోవుల సంరక్షణకు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

సచివాలయం సందర్శన

నందిగామ: సచివాలయ ఉద్యోగులు ప్రజల సమస్యల పరిష్కారం విషయంలో చురుగ్గా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సూచించారు. పట్టణంలోని 1 వ సచివాలయంను మంగళవారం ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా సచివాలయంకు వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలోని రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రద్ధగా పనిచేయాలని చెప్పారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు.

చల్లబడిన వాతావరణం

నందిగామ: నందిగామ ప్రాంతంలో మంగళవారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉదయాన్నే ఈదురుగాలులతో కూడిన ఒక మోస్తరు వర్షం కురిసింది. ఆ తర్వాత దాదాపుగా సాయంత్రం వరకు వాతావరణం చల్లగానే ఉంది. కచ్చితంగా నాలుగు సంవత్సరాల క్రితం ఇదే రోజు జననేత పట్టాభిషేక కార్యక్రమం జరిగింది. ఆరోజు కూడా ఇదే తరహాలో చిరుజల్లులు కురిసి వాతావరణం చల్లబడింది. గత కొద్దిరోజులుగా నందిగామ ప్రాంతంలో పగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. జననేత పాలన నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా వరుణుడు కరుణించి వాతావరణాన్ని చల్లబరిచాడని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదల గుండెచప్పుడు సీఎం జగన్

- రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి
- సచివాలయం, ఆర్బీకె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆళ్ల, ఎమ్మెల్సీలు అరుణకుమార్, రాజశేఖర్ ఎమ్మెల్యేలు జగన్మోహనరావు, కృష్ణప్రసాద్,

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్య, వైద్యంతో పాటు అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల గుండె చప్పుడుగా మారారని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఐతవరం గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్ర భవనాలను ఎమ్మెల్యేలు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీలు డాక్టర్ మొండితోక అరుణకుమార్, మర్రి రాజశేఖర్లతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ల మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అని చెప్పటం కాకుండా ప్రజల గడప వద్దకే పాలన తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయటం ప్రశంసనీయమన్నారు.

ఎన్టీఆర్ను గౌరవించటం మన బాధ్యత

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును గౌరవించటంలో తప్పేముందని ఆయనను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఎన్టీ రామారావును గౌరవిస్తుందని అందులో భాగంగానే జిల్లాకు ఎన్టీ రామారావు పేరు పెట్టారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు చేసే అర్హత టీడీపీకి లేదని చెప్పారు.

ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించావు

రియల్ ఎస్టేట్, కాటన్, తదితతర వ్యాపారాలు చేసి కోట్లు సంపాదించానని దేవినేని ఉమామహేశ్వరరావు ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించారో చెప్పాలని మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతోనే రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. నందిగామలోని పాలిటెక్నిక్ కళాశాలకు, చందర్లపాడు ప్రభుత్వాస్పత్రికి, కంచికచర్ల జూనియర్ కళాశాలలకు అప్పటిలో కోట్ల విలువ చేసే స్థలాలను వితరణగా అందించామని కానీ ఉమా పుణ్యమాని మా పేర్లు పెట్టుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వసంత నాగేశ్వరరావు, సావిత్రమ్మల పేరు పెట్టుకునేలా కృషి చేయాలని కోరారు.

అభివృద్ధికి చిరునామా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలన అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం జగన్ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రానున్న ఎన్నికలలో గత విజయానికి మించిన విజయాన్ని అందిస్తారని శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ తెలిపారు. అనంతరం ఆళ్ల, జగన్మోహనరావు, అరుణకుమార్, మర్రి రాజశేఖర్లను వసంత కృష్ణప్రసాద్ ఘనంగా సత్కరించారు. సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, కోటేరు లక్ష్మి, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే జగన్మోహనరావు
- జయంతి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహనరావు

జయంతి(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగేళ్ల పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. మండలంలోని జయంతి గ్రామంలో మంగళవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారులు పొందిన పథకాల వివరాల బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే హామీలు మలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలతో నిరుపేదల హృదయాల్లో వెలుగులు నింపి జగనన్నే మా భవిష్యత్తు అనేంతగా ప్రజల హృదయాలను హత్తుకున్నారని కొనియాడారు. ప్రజలకు నిత్యం మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, ప్రభుత్వానికి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఉప సర్పంచ్ ఇప్పల సుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, నాయకులు ఇప్పల కృష్ణారెడ్డి, పలువురు నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు సహకరించాలి

కమిషనర్ జయరాం



స్వచ్ఛ సంకల్ప ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ జయరాం

నందిగామ: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సూచించారు. పట్టణంలోని 14వ వార్డులో మంగళవారం ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో స్వచ్ఛ సంకల్ప ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. డ్రెయిన్లలో పూడిక తీతలు, పిచ్చి మొక్కల తొలగింపు, బ్లీచింగ్ చల్లించడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు కూడా సహకరిస్తే పట్టణాన్ని స్వచ్ఛ నందిగామగా ఆదర్శ వంతంగా తీర్చిదిద్దవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా సీఎం జగన్ పాలన

- ఘనంగా నాలుగేళ్ల సంబరాలు
- పట్టణంలో భారీ బైక్ ర్యాలీ
- పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణకుమార్, ఎమ్మెల్యే జగన్మోహనరావు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్



నందిగామలో సంబరాలు జరుపుతున్న న్యాయవాదులు

నందిగామ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలన రాష్ట్ర ప్రజలకు భరోసా, నమ్మకం, విశ్వాసంతో పాటు గుండె ధైర్యాన్నిచ్చిందని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా భారీ బైకు ర్యాలీని మంగళవారం రాత్రి శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైకు ర్యాలీ సీఎం రోడ్డు, రైతుపేట, బస్టాండ్, ప్రభుత్వాస్పత్రి రోడ్డు, మెయిన్ బజార్, పాతబస్టాండ్ మీదుగా గాంధీ సెంటరుకు చేరుకుంది. గాంధీ సెంటరులోని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులెవరైనా ప్రజా సేవకులేనని జగన్మోహనరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నాలుగేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగిస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున టపాసులు కాల్చి సందడి చేశారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, జెడ్పీటీసీ సభ్యులు గాదెల వెంకటేశ్వరరావు, వేల్పుల ప్రశాంతి, అమర్లపూడి కీర్తి సౌజన్య, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, మండల, పట్టణ కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వుల రమేష్ బాబు, వేమా సురేష్, కందుల నాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, షేక్ ఫాతిమా, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఆధ్వర్యంలో..

నందిగామ: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన విజయవంతంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది మట్టా ప్రసాద్, న్యాయవాదులు అద్దంకి మణిబాబు, సైదా, షేక్ దాదా హుస్సేన్, లక్ష్మీకాంతం, నూతన్, విజయకుమార్, కృష్ణ ప్రసాద్, కోటి, ప్రభాకర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.6 లక్షల ఆదాయం

వేదాద్రి(జగ్గయ్యపేట): స్థానిక యోగానంద లక్ష్మీనరసింహస్వామికి భూమి కౌలు వేలం ద్వారా రూ.6 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో కె.నాగరాజు పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో మంగళవారం మండలంలోని వేదాద్రి, రావిరాల, బండిపాలెం గ్రామాల్లో ఆలయానికి చెందిన భూములకు కౌలు వేలం నిర్వహించారు. ఈ వేలంలో మూడు గ్రామాల్లో ఉన్న 99.99 ఎకరాలకు చెందిన భూమికి ఆదాయం వచ్చిందన్నారు. ఒక సంవత్సరం కాలపరిమితిలో సాగు చేసుకుంటారన్నారు. మరో 47.78 ఎకరాలకు పాటదారులు రాకపోవడంతో వాయిదా వేశామన్నారు. దేవాలయ ఇన్స్పెక్టర్ అనురాధ, సూపరింటెండెంట్ రత్నాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

గౌరవరం(జగ్గయ్యపేట): గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుడు షేక్ మదార్సాహెబ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని సంఘ అధ్యక్షులు సయ్యద్ బాల సైదా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చేపల చెరువుల వేలం

వీరులపాడు: మండలంలోని మత్స్యశాఖ ఆధీనంలో ఉన్న కొణతాలపల్లి, జుజ్జూరు, దాచవరం గ్రామాల్లో ప్రభుత్వ చెరువులు 1432 ఫసలి నుంచి 1433 ఫసలి వరకు చేపలు పట్టుకునే హక్కుకు బుధవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ సహాయ ఇన్స్పెక్టర్ లెనిన్బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు వేలం జరుగుతాయన్నారు. రూ.3 వేలు దరావత్ చెల్లించి పాల్గొనాలని కోరారు.

సహకార సంఘాలు బలోపేతం కావాలి

జగ్గయ్యపేట అర్బన్: సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని కేడీసీసీ బ్యాంక్ పరిధిలో ఉన్న బ్రాంచ్ల పరిధిలో ఉన్న సహకార సంఘాల సిబ్బందిని స్టడీ టూర్ కోసం పెడన నియోజకవర్గంలో ఉన్న నందమూరు సహకార సంఘానికి వెళుతున్న మొదటి బ్యాచ్ బస్సును మంగళవారం కేడీసీసీబీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరు సహకారం సంఘం టర్నోవర్ రూ.43 కోట్లు ఉందన్నారు. సహకార సంఘం చేస్తున్న వివిధ రకాల వ్యాపారాలను, గమనించి సంఘాలలో నూతన వ్యాపారాలు అవలంభించాలన్నారు. సహకార సంఘాలను ఆర్థికంగా బోపేతం చేయడం కోసమే ఈ స్టడీ టూర్ను జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఆప్కాబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు వలంటీర్లకు సత్కారం

కంచికచర్ల : మండలంలో వలంటీర్లను ఈనెల 31వ తేదీన సత్కరించనున్నట్లు ఎంపీడీవో కే బాలశంకరరావు మంగళవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు అందుకున్నవారితో ఉత్తమ సేవలందించే వలంటీర్లను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు సత్కరిస్తారని తెలిపారు. గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

అన్నదానానికి వితరణ

లింగగూడెం(పెనుగంచిప్రోలు): గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోదండ రామాలయానికి మంగళవారం పెనుగంచిప్రోలులోని శ్రీనాగసత్యమ్మ తల్లి జ్యూయలరీ వర్క్స్ నిర్వాహకులు రంగు ఈశ్వరాచారి రూ.10 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు మురుకుట్ల రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. విరాళం నగదును ప్రతిష్ఠ మహోత్సవంలో అన్నదానానికి వినియోగించాలని కోరారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వెలిశాల ఏడుకొండలు, క్రమశిక్షణా కమిటీ జిల్లా అధ్యక్షులు చల్లాల శివాజీ, జిల్లా కోశాధికారి పులికొండ సాంబశివరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు నంచర్ల గోపి, తునికిపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర తిరగరాస్తూ సాగుతున్న పాలన

వైఎస్సార్ సీపీ పాలన నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు



వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాలుగేళ్ల ప్రజారంజక పాలన రాష్ట్ర చరిత్రను తిరగ రాస్తూ ముందుకు సాగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. సీఎం జగన్ పాలన నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కేకు, స్వీట్లు పంచిపెట్టి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే 98.5 శాతానికి పైగా హామీలు అమలు చేసి తన సత్తా చాటారన్నారు. గత ఎన్నికలకు ముందు టీడీపీ మేనిఫెస్టోలో 60 పైగా హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని చంద్రబాబును ఈ రోజు ప్రజలెవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, కౌన్సిలర్లు కొలగాని రాము, గింజుపల్లి వెంకట్రావు, వట్టెం మనోహర్, కాశి కిషోర్, దువ్వల రామకృష్ణ, పూసాల పుల్లారావు, కాటగాని నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు షేక్ మొహిద్దీన్, బద్దూనాయక్, చారుగుండ్ల కొండ, గోగుల వెంకయ్య, కాపు సంఘం అధ్యక్షుడు యలమంచి రాజేంద్ర, మాజీ అధ్యక్షుడు మహేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ పాదిలి లక్ష్మీనారాయణ, నాయకులు సామినేని లక్ష్మీనారాయణ, ఎస్ఎస్పీ సైదా, పి.కృష్ణమూర్తి,అల్లా భక్షు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



నందిగామలో ఆవిర్భావ దినోత్సవంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు



వత్సవాయిలో జెండా ఆవిష్కరించిన సీఐటీయూ నాయకులు

నందిగామ: శ్రమ దోపిడీ లేని సమాజ స్థాపనే సీఐటీయూ లక్ష్యమని మండల కార్యదర్శి కటారపు గోపాల్ తెలిపారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలతో హక్కులను పరిరక్షిస్తున్న ఘనత సీఐటీయూకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు మాణిక్యం, సైదా, నరేష్, శ్రీను, వీరమయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వత్సవాయిలో ఘనంగా నిర్వహించారు. గాంధీపార్కు సెంటర్లో సీనియర్ నాయకులు వై. వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి బీ రాము మాట్లాడుతూ కేంద్రం లేబర్కోడ్లను సృష్టించి కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేశారన్నారు. శ్రామికుల మధ్య చిచ్చుపెట్టి పోరాటాలను బలహీనపరుస్తున్నారని తెలిపారు. మతోన్మాద ఎజెండాను తిప్పికొట్టాలన్నారు. నాయకులు దేవయ్య,చ బాబురావు, ప్రసాద్, మోహన్రావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నూతన గృహ ప్రవేశాలు



గృహప్రవేశ కార్యక్రమంలో వెంకటకృష్ణప్రసాద్, జెడ్పీటీసీ నాగమణి, సర్పంచి పద్మకుమారి

పెనుగంచిప్రోలు: స్థానిక జగనన్న లేఅవుట్లో మంగళవారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 లక్షల మందికి పైగా అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇవ్వటంతో పాటు అమరావతిలో 50,793 పేద మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, మైనింగ్, పూసల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, కొల్లా రఘురామయ్య, తమ్మిశెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి



శంకుస్థాపన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వెంకటకృష్ణ ప్రసాద్ తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక 19వ వార్డులో పుగాకు సందు, 3,4,10 వ వార్డు జేఆర్సీ కళాశాల రోడ్లో సుమారు రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర వైఎస్సార్ సీపీ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్తో కలిసి శంకుస్థాపన చేశారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, కాశి అనురాధ కిషోర్, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర ఉషారాణి, కన్నెబోయిన రామలక్ష్మి, పార్టీ నాయకులు దువ్వల రామకృష్ణ, పూసాల పుల్లారావు, పండిటి కోటేశ్వరరావు, చారుగుండ్ల కొండ, చిరంజీవి, మున్సిపల్ డీఈఈ, ఏఈ పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విద్యార్థులకు మేలు



గ్రంథాలయంలో వ్యాయామం చేస్తున్న విద్యార్థులు

కంచికచర్ల : స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం పలు విభాగాల్లో ఆటలను నిర్వహించారు. జెడ్పీ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తెలుగు భాషపై విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు తెలుగు భాషా పరిజ్ఞానం గురించి వివరించారు. అనంతరం కథలు చదవటం, పాడుపు కథలు, డ్రాయింగ్ నేర్పించారు. యోగా గురువు నారాయణ విద్యార్థులకు యోగా నేర్పించారు. అల్లూరు రామచంద్రుడు, రిటైర్డ్ గ్రంథపాలకుడు వెంకటేశ్వరరావు, రచయిత నీలం సర్వేశ్వరరావు, భవిత సెంటర్ ఐఈఆర్టీ ఉపాధ్యాయుడు ఎం .కనకారావు పలువురు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: స్థానిక గ్రంథాలయాల్లో మంగళవారం విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. పుస్తక పఠనం, నీతికథలు చెప్పారు. పుస్తక పఠనం వలన కలిగే లాభాలను వివరించారు. గ్రంథాలయాధికారులు ఇంజం మధు, మధుబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.